ప్రథమ ముద్రణ : 2009

కాపీలు : 6,000

సహ సంపాదకులు :

కూరపాటి విజయకుమార్ : మాటలు, కీర్తనలు మరియు వాటి అర్థములు

జాన్ హిల్డెబ్రాంట్ : లిటర్జి మరియు సంగీతము

కాపీరైట్ :

క్రైస్ట్ ఇవాంజెలికల్ లూథరన్ మినిస్ట్రీస్, గుంటూరు.

చిత్రముల కాపీరైట్ : జాన్ హిల్డెబ్రాంట్

చిత్ర సమర్పణ : క్రెమర్ పబ్లిషింగ్, అమెరికా.

ముద్రణ : డాన్‌బోస్కో టెక్నికల్ స్కూల్ ప్రెస్, గుంటూరు.

# విషయసూచిక

ఉపోద్ఘాతము ........................................................................................ 6
ఆరాధన కొరకైన వ్యక్తిగత ప్రార్థనలు ........................................................................ 9
పరిశుద్ధ సహవాసము కొరకైన వ్యక్తిగత సిద్ధపాటు .................................................... 12
పరిశుద్ధ బాప్తిస్మము ...................................................................................... 14
సామాన్య ఆరాధన ......................................................................................... 18
కృపావాహనములను ఆచరించు ఆరాధన ................................................................. 30
కీర్తనల విషయసూచిక ..................................................................................... 44
కీర్తనలను ఆలపించుట ..................................................................................... 45
ఆరాధన కొరకైన కీర్తనలు ................................................................................. 48
సంఘ ప్రార్థనలు .......................................................................................... 108
అతనేషియన్ విశ్వాస ప్రమాణము ......................................................................... 118
క్రైస్తవ వివాహము ........................................................................................ 120
క్రైస్తవ సమాధి ........................................................................................... 126
సాధారణ ప్రార్థన క్రమము ................................................................................ 132
కుటుంబ ఆరాధన క్రమము ................................................................................ 135
వ్యక్తిగత ప్రార్థనలు ...................................................................................... 137
కంకార్డెన్సు ............................................................................................... 144
అనుదిన బైబిలు పఠనములు .............................................................................. 153
క్రైస్తవ సంఘ సంవత్సరము .............................................................................. 164
మూడు సంవత్సరముల ప్రసంగ సరణి ................................................................... 167
ప్రసంగ సరణి ............................................................................................. 168
సంఘ సంవత్సరము కొరకైన క్యాలెండర్ తేదీలు ....................................................... 176

కీర్తనల కొరకైన విషయసూచిక .......................................................................... 630

# కీర్తనలు


కీర్తనల సంఖ్య

అడ్వెంటు ........ 1-16

క్రిస్మస్ ........ 17-46

సంవత్సరాంతము / ప్రారంభము ........ 47-52

ఎపిఫానియా ........ 53-62

లెంటు ........ 63-103

మట్టలాదివారము ........ 104-105

పరిశుద్ధ గురువారము ........ 106-108

మంచి శుక్రవారము ........ 109-111

ఈస్టరు ........ 112-127

ఆరోహణము ........ 128-135

పెంతెకొస్తు ........ 136-153

పరిశుద్ధ త్రిత్వము ........ 154-158

మతోద్ధారణ ........ 159-160

అంత్యకాలము ........ 161-173

ఆరాధన ప్రారంభ కీర్తనలు ........ 174-188

ఆరాధన స్తుతి కీర్తనలు ........ 189-217

లిటర్జి కీర్తనలు ........ 218-229

దేవుని వాక్యము ........ 230-235

బాప్తిస్మము ........ 236-240

పాపపు ఒప్పుకోలు / పాపక్షమాపణ ........ 241-272

పరిశుద్ధ సహవాస సంస్కారము ........ 273-281

ఆరాధన ముగింపు కీర్తనలు ........ 282-291

| | |
|---|---|
| | కీర్తనల సంఖ్య |
| ఆహ్వానము | 292-299 |
| విమోచకుడు | 300-338 |
| విశ్వాసము | 339-366 |
| ప్రార్థన | 367-383 |
| నమ్మకము | 384-410 |
| సమర్పణ | 411-420 |
| క్రైస్తవ ప్రేమ | 421-425 |
| క్రైస్తవ గృహము | 426-435 |
| క్రైస్తవ విద్య | 436-448 |
| సామాజిక స్పృహ | 449-457 |
| సంఘము | 458-478 |
| పరిచర్య | 479-481 |
| పరిశుద్ధులు మరియు హతసాక్షులు | 482-486 |
| సువార్త ప్రకటన | 487-499 |
| ప్రేషితోద్యమము | 500-505 |
| ఉదయకాలపు ప్రార్థన | 506-514 |
| సాయంకాలపు ప్రార్థన | 515-527 |
| నిర్ధారణ | 528-533 |
| వివాహము | 534-541 |
| మరణము మరియు సమాధి | 542-560 |
| కృతజ్ఞతా స్తుతులు | 561-571 |
| నిర్వాహకత్వము | 572-575 |

# ఉపోద్ఘాతము

భారతదేశములో లూథరన్ కార్యకలాపములు ప్రారంభమై 2006 సం॥నకు మూడువందల సంవత్సరములై యున్నది. ఈనాటి లూథరన్‌లు గతించిన ముందుతరపు లూథరన్‌లకు ప్రతీకలుగా నిలచియున్నారు. సంవత్సరాల తరబడి ఎందరో లెక్కింపలేని స్వరకల్పనను గావించెడివారు, రచయితలు మరియు అనువాదకులు – పాశ్చాత్యులు మరియు స్వదేశీయులు – నాణ్యత మరియు క్రొత్తదనముచేత మన ఆరాధనను ఐశ్వర్యవంతము చేసియున్నారు.

ఈ శతాబ్దపు ప్రారంభ సంవత్సరములలో, క్రైస్ట్ ఇవాంజెలికల్ లూథరన్ మినిస్ట్రీస్ – రెండు ప్రాముఖ్యమైన సంప్రదాయముల నుండి వచ్చిన రెండు వేరువేరు తెలుగు కీర్తన పుస్తకములను – ఉపయోగించెడివారు. "లూథరన్ కీర్తనలు" 1975 సం॥లో ముద్రింపబడి మరియు "క్రైస్తవ కీర్తనలు" 1996 సం॥లో ప్రచురింపబడి మరియు 1999 సం॥లో తిరిగి మరల ముద్రింపబడియున్నవి. మొదటిది ప్రాముఖ్యముగా పాశ్చాత్యుల శైలిపై ఆధారపడియున్నది. రెండవది భారతదేశ సంగీత రాగములపై ఆధారపడియుండెను. క్రైస్ట్ ఇవాంజెలికల్ లూథరన్ మినిస్ట్రీస్ ఉపయోగించుచున్న ఈ రెండు కీర్తన పుస్తకములు కూడా బలములను మరియు బలహీనతలను కలిగియున్నవి. ఏమైనప్పటికిని, రెండు పుస్తకములు కూడా పునర్ముద్రింపబడకపోవుటను బట్టి కొరత ఏర్పడుటయనునది పెద్ద సమస్యయై యుండెను. ఒక క్రొత్త ఐక్యకీర్తన పుస్తకము సంఘమునకు అవసరమైయున్నది. అప్పుడే "లూథరన్ ఆరాధన" అను తలంపు జనియించెను.

గత కీర్తన పుస్తకములు రెండింటికంటె అత్యుత్తమమైన లిటర్జి మరియు సంగీత సాంప్రదాయములను యధావిధిగా ఉంచుచూ – తెలుగు భాషలో లూథరన్ సంఘము యొక్క లిటర్జి మరియు కీర్తనలను వాటి సమగ్ర నిర్మితశైలిలో మార్పు చేయవలసినచోట మార్పుచేసి మరియు అనవసరమయిన దానిని తీసివేసి సాధ్యమైనంతగా వాటిని బద్రపరచుటయే – ఈ కీర్తన పుస్తకము వెనుకనున్న ప్రాముఖ్యమైన ఉద్దేశ్యమైయున్నది.

లిటర్జిల పట్ల అత్యున్నతమైన శ్రద్ధతీసుకొనబడియున్నది. మొదటి లిటర్జి ఉపయోగించుటకు వీలుగా ఉండుట కొరకు "సాధారణ ఆరాధన" అను పేరు దానికి పెట్టబడినది. ఈ లిటర్జియొక్క సంగీతము క్లుప్తీకరించబడి యున్నది. రెండవ లిటర్జి ఇప్పుడు "కృపావాహనములను ఆచరించు ఆరాధన" గా పిలువబడుచున్నది. రెండు లిటర్జిలు కూడా సమగ్రముగా పరిశోధించబడియున్నవి, కనుకనే అవి స్పష్టమయిన మరియు ఖచ్చితమైనవిగా ఈ పుస్తకమందు భద్రపరచబడియున్నవి. ఈ రెండు క్రమములు సంస్కారములతోను మరియు సంస్కారములు లేకుండగను ఆచరించవచ్చును.

కీర్తన పుస్తకము మొదటి భాగము వివిధ భాగములను కలిగియుండి, బహిరంగ ఆరాధన కొరకు మరియు వ్యక్తిగత ధ్యానము కొరకు ఉపయోగకరముగా మరియు మేలుకరముగానున్నవి. వివిధములైన ప్రార్థనలు, క్రైస్తవ వివాహము మరియు క్రైస్తవ సమాధి క్రమములు, రెండు ఆరాధనా క్రమములు (పరిచారకునితోను

మరియు పరిచారకుడు లేకుండగను), అరవై కీర్తనలు, కంకార్డెన్సు, బైబిలును ఒక్క సం॥లో చదువుట కొరకైన క్రమములు, క్రైస్తవ సంఘ సంవత్సరము మరియు ప్రసంగసరణిలు చేర్చబడియున్నవి.

సంఘము యొక్క రెండు సంగీత సంప్రదాయములను అనుసరించి కీర్తనలు సిద్ధాంతపరమైనవిగా మరియు ఉపయోగించులాగున పునరుశ్చరణ గావింపబడియున్నవి. ప్రాముఖ్యముగా, లూథరన్ కీర్తనలలో ఉపయోగించిన తెలుగు భాషయొక్క ప్రశస్త్యముతో క్రొత్తవారు, పాతవారు సుపరిచితులు గావింపబడుటకుగాను మరియు ఉపయోగించువారికి సహాయముగా ఉండుటకుగాను ఈ ప్రచురణయొక్క కీర్తనల భాగములో అందున్న కష్టమైన మాటలకు వాటి దిగువన అర్థములు యివ్వబడియున్నవి. ఈ రీతిగా, భారతదేశపు ఘనమైన లూథరన్ కీర్తనలను భద్రపరచుటయేగాక, కష్టతరమైన మాటలకు అర్థములను యిచ్చుటచేత ఈ ఘనమైన కీర్తనలను అనేకులు నిజముగా తెలుసుకొనులాగున వారిని అభివృద్ధిపరచునని నిరీక్షించుచున్నాము.

ఈ పుస్తకము ఇప్పుడును మరియు రాబోవు కాలములోను ఆశీర్వాదకరముగా ఉండులాగున ఈ పుస్తకము యొక్క ప్రచురణకర్తలు ప్రార్థించుచున్నారు. దేవునికే మహిమ కలుగును గాక.

**యేసు ప్రభువు నామమున**

యెహోవా మందిరమునకు వెళ్లుదమని
జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని.

కీర్తన 122:1

# ఆరాధన కొరకైన వ్యక్తిగత ప్రార్థనలు

**యేసు ప్రభువు నామమున**

**సమాధానము కొరకు**

ఓ సమాధానకర్తవైన దేవా, నా ఆత్మ కొరకు నెమ్మదిని మరియు నా ఆలోచనల కొరకు వెలుగును వెదకుచు, నెమ్మదిలేని లోకము నుండి నీ వైపునకు తిరిగియున్నాను. నా క్రియలు పరిశుద్ధ పరచబడుటకును, నా గాయములు స్వస్థపరచబడుటకును, నా పాపములు క్షమింపబడుటకును, నా నిరీక్షణ పునరుజ్జీవింపబడుటకును వాటిని నీ యొద్దకు తెచ్చుచున్నాను. ప్రభువా నీయందే సంపూర్ణమైన సమాధానము యున్నది. నిష్ఫలమైన నా జీవితములోనున్న అశాంతిని నిమ్మళపరచుము మరియు నీ వైపునకు నన్ను నడిపించుము. నీ ఔన్నత్యము నేను చెల్లింపగల స్తుతికన్న ఎంతో ఉన్నతమైనది. నా జీవితములోని ఒంటరితనమును తీసివేసి, నీ సంపూర్ణ సమాధానముతో నన్ను నింపుము. ఆమేన్.

**బాప్తిస్మమును జ్ఞాపకము చేసుకొనుట**

తండ్రి, కుమార, పరిశుద్ధాత్ముడా: బాప్తిస్మపు నీటిలో నా పాపమును క్షమియించి, సాతాను నుండియు, మరణము నుండియు నన్ను విడిపించియున్నావు. క్రీస్తునందలి నూతన జీవములోనికి నన్నులేపి ఆయన నీతిని నాకు ధరింపజేసియున్నావు. రక్షణకై నీవు నన్ను కడిగిన విషయమందు సంతోషించుచు నీ సన్నిధియందు నిత్యము నీవిచ్చిన నీతియందును, పరిశుద్ధతయందును జీవింప నాకు సహాయము చేయుము. ఆమేన్.

**వ్యక్తిగత పాపపు ఒప్పుకోలు**

తండ్రీ, నీకు విరోధముగ నేను పాపము చేసియున్నాను మరియు నేను నీ బిడ్డననిపించుకొనుటకు యోగ్యుడను కాను. ప్రత్యేకముగ నేను చేసిన ...... ఈ పాపమునకై దుఃఖించుచున్నాను. నీ కృపలో నీ యేకైక కుమారుని అర్పించి నా పాపమంతటినీ తీసివేసియున్నావు. ఆయనను బట్టి ఓ దేవా, పాపినైన నన్ను కరుణింపుము మరియు పరిశుద్ధాత్మయందలి ఆనందములో నా జీవితకాలమంతయు నిన్ను సేవింపనిమ్ము. ఆమేన్.

**స్తుతి మరియు కృతజ్ఞతనర్పించుట**

సమస్తమును సృజించిన, ఓ దేవా! నిన్ను స్తుతించుచున్నాము. నాకు జీవమును మరియు ఊపిరిని ఇచ్చియున్నావు. పాపము నుండి నన్ను శుద్ధిచేయుటకు నీ కుమారుని నా కొరకు పంపియున్నావు మరియు నన్నానందింపజేయుటకు పరిశుద్ధాత్మ దేవుని నా కొరకు పంపియున్నావు. నేను జీవించుటకు అవసరమైన వాటినన్నింటిని నా కొఱకు దయచేయుచున్నందులకై నీకు వందనములు. ప్రత్యేకముగ నాకు నీవు యిచ్చిన ఈ....... నకై వందనములు, నీకే ఘనత మహిమ యుగయుగములకు కలుగును గాక! ఆమేన్.

**ఆరాధనకు ముందు**

పరలోకమందున్న తండ్రీ, నిన్ను ఆరాధించుటకు నేను వచ్చియున్నాను. నీ కృపా వాక్యము ద్వారా నన్ను సమీపించుము మరియు నీ కనికరము యొక్క నిశ్చయతను నాకు అనుగ్రహించుము. ఏకాగ్రతతో నీ స్వరము వినుటకును మరియు నీ స్తుతిని కీర్తించుటకును విరోధముగా పరుగులెత్తుచున్న నా తలంపులకు అడ్డువేయుము. ఆమేన్.

ఓ ప్రభువా – మా సృష్టికర్తా, విమోచకుడా మరియు ఆదరణకర్తా – నీ పరిశుద్ధ వాక్యమును వినుటకు నీ సన్నిధిలో కూడుకొనియున్నాము. నీ పరిశుద్ధాత్ముని ద్వారా నీవు మా హృదయములను తెరువుమనియు, నీ వాక్యోపదేశము ద్వారా మేము మా పాపముల విషయమై పశ్చాత్తాప పడునట్లును, యేసును విశ్వసించునట్లును మరియు దినదినము కృపయందును మరియు పరిశుద్ధతయందును మమ్మును ఎదుగజేయుమని మేము ప్రార్థించుచున్నాము. యేసుని బట్టి మా ప్రార్థనాలకించుము. ఆమేన్.

**సహవాస సంస్కారమునకు ముందు**

ప్రభువా, నీ పరిశుద్ధ బల్ల వద్ద నేను అతిథిగానుండ తగినవాడను కాను. కాని నీవు పాపులకు స్నేహితుడవై యున్నావు మరియు నీవు నన్ను త్రోసివేయవు. ఈ రొట్టె నీ శరీరమైయున్నది, అది నా పాపములను మ్రానుమీద మోసియున్నది. ఈ ద్రాక్షారసము నీ రక్తమైయున్నది, అది సమస్త దోషముల నుండి నన్ను పరిశుద్ధపరచెను. నీవిచ్చిన ఆహ్వానమును బట్టి, సంతోషించుచు నిన్ను సమీపించుచున్నాను. నా రక్షకా, నన్ను అంగీకరించుము. ఆమేన్.

**సహవాస సంస్కారమునకు తరువాత**

ప్రభువైన యేసు క్రీస్తూ, నీ శరీరము మరియు రక్తముతో ఈ సంస్కారమునందు నన్ను పోషించినందులకై నీకు వందనములు. నీవు నాకు పాపక్షమాపణను, జీవమును, రక్షణను యిచ్చియున్నావు. ద్రాక్షావల్లిలో తీగెలు ఎల్లప్పుడు నిలిచియున్నట్లుగా నన్ను ఎల్లప్పుడు నీలో నిలిచియుండనిమ్ము. నీ స్తుతిని, మహిమను ప్రచురపరచుటకును మరియు జీవించుటకును నీ ఆత్మశక్తితో నన్ను పంపుము. ఆమేన్.

పరలోకము నుండి వచ్చిన ఓ జీవాహారమా, నీ అతిథిని నీవు ఎంతగానో సంతృప్తిపర్చియున్నావు! నీవు నాకిచ్చిన ఈ దానములు నా హృదయమును సంతోషముతోను నెమ్మదితోను నింపియున్నవి. ప్రభువా, నీ పరలోక ఆహారము చేత నన్ను బలపరచియున్నావు. అందునుబట్టి ఇక్కడ ఈ భూమి మీద నా జీవితకాలమున్నంత వరకు పరిశుద్ధమైన భయముతో నిన్ను సేవించుదును. మరియు ఈ లోకమును విడిచిపెట్టమని నా యాత్మను నీవు పిలిచినప్పుడు, శాశ్వతానంద లోకములోనికి నీ నీతిని బట్టియే నేను ప్రవేశించుదును. ఆమేన్.

**ఆరాధన తరువాత**

మంచి కాపరీ, నిన్ను ఆరాధించుటకు నీ మందతో కూడి, యిక్కడ ఉండుటను బట్టి నేను సంతోషించుచున్నాను. నేను వినిన వాక్యము నా హృదయములో వేరుపారి నా జీవితములో మంచి ఫలములు ఫలించునట్లు నీ వాక్యమును కారణముగా చేయుము. నీ నీతి మార్గములలో నన్ను నడిపించుము, నా మాటలు మరియు నా క్రియల ద్వారా ఇతరులు నిన్ను మహిమపరచునట్లుగా వాటిని ఉంచుము.

ఓ ప్రభువా, నిన్ను యిక్కడ స్తుతించిన పెదవులు,
　　లోకమునందును నిన్ను మహిమ పరచుచూ ఉండునట్లుగా చేయుము;
నీవు మాట్లాడగా వినిన చెవులు
　　నీ వాక్యమును ఎల్లప్పుడు వినునట్లును,
　　మరియు ద్వేషమునకును, అసమ్మతికిని అవి దూరమగును గాక;
నీ నామమును ఒప్పుకొనిన నాలుకలు
　　నిర్భయముగా, ఎప్పుడూ సత్యమునే పలుకును గాక;
నేడు కూడుకొని ఆరాధించిన మేమందరమూ
　　యేసునందు నీవు మమ్మును ప్రేమించిన రీతిగా నిజమైన ప్రేమతో ఒకరితొనొకరము ఐక్యముగా ఉందుము గాక. ఆమేన్.

**ఆరాధనలో పరిచర్యచేయు వారి కొరకు**

తండ్రి, కుమార, పరిశుద్ధాత్ముడా : నీ ఆలయమందు పరిచర్యచేయుటకు నీవిచ్చిన ఆధిక్యతకై నేను సంతోషించుచున్నాను. ప్రభువా నా పరిచర్యలో నా మాటల ద్వారా, నా క్రియల ద్వారా ఇతరులకు మంచి మాదిరిగా నుండుటకును, మర్యాదస్తునిగను, వినయముగల వానిగనుండుటకును నాకు సహాయము చేయుము. నిన్ను సంతోషముతో ఆరాధించుటకు నేను యితరులకు సహాయపడులాగున, నా విధులను నిర్వర్తించుటకు నన్ను బలపరచుము. ఆమేన్.

*పరిశుద్ధ సహవాసము కొరకైన వ్యక్తిగత సిద్ధపాటు (పేజీ. 12)*
*ప్రత్యేక ధ్యానమునకైన కొన్ని దావీదు కీర్తనలు (పేజీ. 48)*
*మరికొన్ని వ్యక్తిగత ప్రార్థనలు (పేజీ. 137)*
*కంకార్డెన్స్ (పేజీ. 144)*

# పరిశుద్ధ సహవాసము కొరకైన వ్యక్తిగత సిద్ధపాటు

ప్రశ్న: దేవుడు తన పరిశుద్ధ వాక్యమునందు నన్ను గూర్చి నాకు ఏమని చెప్పుచున్నాడు?

*జవాబు:* నేను పాపిననియు, ఆయనశిక్షకు మాత్రమే నేను పాత్రుడననియు ఆయన చెప్పుచున్నాడు.

ప్రశ్న : నా పాపములను నేను ఎరుగక పోయినను లేక వాటి వలన నేను బాధింపబడకపోయిన యెడల నేనేమి చేయవలెను?

*జవాబు :* పది యాజ్ఞల ప్రకారము భర్తగానో లేక భార్యగానో లేక అవివాహితునిగానో, తల్లిదండ్రులగానో లేక బిడ్డలగానో, యజమానిగానో లేక ఉద్యోగిగానో, ఉపాధ్యాయునిగానో లేక విద్యార్థిగానో, నాకు నేనుగా పరీక్షించుకొనవలెను. నా పూర్ణ హృదయముతో నేను దేవుని ప్రేమించుచున్నానా, సంతోషముగా ఆయన వాక్యమును వినుచున్నానా మరియు ఓర్పుతో శ్రమలను సహించుచున్నానా? నేను అవిధేయునిగను, గర్విష్ఠునిగను, క్షమింపనివానిగను ఉంటినా? నేను స్వార్థపరునిగను, సోమరిగను, అసూయపరునిగను లేక జగడములాడువానిగను ఉంటినా? నేను అబద్ధమాడి మోసముచేసి, నాదికాని దానిని తీసికొనువానిగా ఉంటూ యితరులకు చెడ్డపేరు కలిగించితినా? నా దేహమును అపవిత్ర పరచుకొంటినా? లేక నా మనస్సులో ప్రొద్దుపుచ్చుకొనుటకు అసభ్యకరమైన తలంపులను అనుమతించుచున్నానా?

ప్రశ్న : నేను దేవునికి వ్యతిరేకముగా పాపముచేసియున్నాననియు మరియు ఆయన శిక్షకు పాత్రుడననియు నేను గ్రహించినప్పుడు నేనేమి చేయవలెను?

*జవాబు :* నేను ఎరిగియున్న నా పాపములను, నేను ఎరుగక చేసిన నా పాపములన్నిటిని కూడా దేవుని యెదుట నేను ఒప్పుకొందును. ఆయన యొక్క కనికరము కొరకు క్షమాపణ కొరకు నేను దేవునిని ప్రార్థించెదను.

ప్రశ్న : ఆయన కృపగల క్షమాపణను నేనెట్లు పొందుకొందును?

*జవాబు :* యేసు నా కొరకు శుద్ధమైన మరియు పరిశుద్ధమైన జీవితమును జీవించియున్నాడనియు మరియు నా సమస్త పాపముల కొరకు సంపూర్ణమైన మూల్యమును చెల్లించుటకు నా కొరకు సిలువపై మరణించియున్నాడని ఆయన వాక్యము నాకు నిశ్చయతను యిచ్చుచున్నది. యేసునందు విశ్వాసము ద్వారా, నేను నా రక్షకుని యొక్క పరిపూర్ణమైన నీతిని మరియు పరిశుద్ధతను ధరించుకొని యున్నాను.

ప్రశ్న : యేసు నావాడనియు మరియు నేను ఆయన వాడననియు అనుటకు యింకను నేనెట్టి నిశ్చయతను కలిగియున్నాను?

జవాబు : పరిశుద్ధ సహవాస సంస్కారము నందు ఆయనతోను, నాతోటి విశ్వాసులతోను నన్ను ఏకము చేయుటకు జీవదాయకమైన ఆహారమును పానీయమును రొట్టె ద్రాక్షారసములతో తన యొక్క శరీరమును రక్తమును ఆయన నా కిచ్చుచున్నాడు. ఈ సంస్కారము ద్వారా యేసు నా పాపములు క్షమించుటయే గాక, నా కొరకైన ఆయన ప్రేమను గూర్చి నాకు గల అనుమానములన్నిటిని తుడిచిపెట్టుచు, దేవుని సంతోషపరచునట్టి జీవితమును జీవించుటకు ఆయన తన స్వంత శక్తిని నాకిచ్చుచున్నాడు మరియు ఆనందదాయకమైన పరలోకపు అనుభూతిని నాకు అనుగ్రహించు చున్నాడు.

ప్రశ్న : ప్రభురాత్రి భోజనమునందున్న ఈ ఆశీర్వాదము లన్నింటిని నేను పొందుదునను నిశ్చయత నాకెట్లు కలుగును?

జవాబు : ఆయన మరణమునకు ముందు రాత్రి ఆయన స్వయముగా చెప్పిన మాటను క్రీస్తు నిబంధన వాగ్దానముగా నేను కలిగియున్నాను. "మీరు తీసుకొని తినుడి; ఇది నా శరీరము. దీనిలోనిది మీరందరూ త్రాగుడి. ఇది నా రక్తము, అనగా పాపక్షమాపణ నిమిత్తము మీ కొరకు చిందింపబడిన నా రక్తము. నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడి." అని ఆయన నాతో చెప్పెను.

ప్రశ్న : యేసు నాకిచ్చిన అమూల్యమైన దానమునకై నేనెట్లు ప్రతిస్పందించెదను?

జవాబు : ఆయనకు నాయెడల గల ప్రేమను బట్టి నేను అనుదినము ఆయనకు స్తుతి వందనములు చెల్లించెదను. ఆయన సహాయముతో శోధనపై పోరాడెదను, నేను చేసిన తప్పిదములను సరిదిద్దుటకు ఉత్తమోత్తమమైన దానిని నేను చేయుదును మరియు ప్రేమతోను, మంచి కార్యములతోను ఆయనను మరియు నాచుట్టు వున్నవారిని నేను సేవించెదను.

ప్రభువైన యేసూ! నీ యొక్క జీవదాయకమైన శరీరము మరియు రక్తమైయున్న ప్రశస్తమైన ఆహారమును పుచ్చుకొనుటకు సంతోషముతోను కృతజ్ఞతతోను యిప్పుడు నేను నీ బల్లను సమీపించియున్నాను. నీవు నాలో నిలిచియుండినట్లుగా నేను నీలో నిలిచియుండుటకు అది నన్ను బలపరచును గాక, అందునుబట్టి నేను నీకు నమ్మకమైన సేవ చేయుటయందును మరియు యితరుల యెడల కనికరయుత కార్యములు చేయుటయందును అధికముగా ఫలించుదును గాక. ఆమేన్.

# పరిశుద్ధ బాప్తిస్మము

*ఈ క్రమము పరిశుద్ధ బాప్తిస్మమును పాపపు ఒప్పుకోలుతో చేర్చి సంఘారాధనయందు వాడబడుచున్నది. పాపపుఒప్పుకోలును బట్టి మరియు పాపక్షమాపణను పొందుటను బట్టి మనము మన బాప్తిస్మమునకు తిరిగి కొనిపోబడుచున్నామని మార్టిన్ లూథర్ చెప్పెను. అందుచేత ఈ క్రమము బాప్తిస్మము నాచరించుటయే కాక బాప్తిస్మమునందున్న శాశ్వత దీవెనలను జ్ఞాపకము చేయుటకు కూడా వాడబడుచున్నది.*

***ఒక బాప్తిస్మపు కీర్తన పాడవచ్చును.***

***అందరు కూర్చొనియుండగా.***

**ప :** మన ప్రభువైన యేసుక్రీస్తు ✝ కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీతో నుండును గాక.

**స :** **మీతో కూడ నుండును గాక.**

## పాపపు ఒప్పుకోలు

**ప :** “మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మ మియ్యుడి” అని మన రక్షకుడైన యేసుక్రీస్తు బాప్తిస్మ విషయములో ఆజ్ఞ యిచ్చెను. మన మందరము బాప్తిస్మమును ఎంతగనో పొందవలసిన అవసరముతో యీ లోకములో జన్మించియున్నాము. మన తల్లిదండ్రుల నుండి పాప స్వభావమును మనము వారసత్వముగ పొందియున్నాము; దేవుని గూర్చి నిజమైన భయమైనను, ఆయన యందు నిజమైన విశ్వాసమైనను లేక, మనమందరము నిత్య మరణమునకు ఖండించబడిన వారివలె నుంటిమి. కాని, యేసు సిలువ మీద తన ప్రాణము నర్పించుటచే మన పాపమంతటిని ఆయన తీసివేసెను. మన బాప్తిస్మమునందు ఆయన తన నీతిని మనకు వస్త్రముగా ధరియింపజేసి, మనకు నూతనజీవమును అనుగ్రహించును. మన పాప స్వభావము మనలను యిక యెన్నడును ఏలనవసరము లేదు. ఈ క్రింది మాటలు పలుకుచు మన అనుదిన జీవితములో బాప్తిస్మము ఏమైయున్నదో మనము జ్ఞాపకమునకు తెచ్చుకొందము :

స : **బాప్తిస్మమనగా మనలోనున్న పాత ఆదాము మనోదుఃఖము, పశ్చాత్తాపములచేత దాని దుష్ట క్రియలు మరియు దురేశ్ఛలతోను ప్రతిదినము మునిగి చావవలెను. దేవుని సముఖమందు నీతిమంతుడుగాను, పరిశుద్ధుడుగాను ఎల్లప్పుడును జీవించుటకు క్రొత్త మనుష్యుడు ప్రతిదినము లేవవలెనని కూడా అర్ధమిచ్చుచున్నది.**

ప : బాప్తిస్మము పొందిన దేవునియొక్క బిడ్డలుగా మనము మన పాపములను ఒప్పుకొందము :

*సంఘము మోకరించవచ్చును.*

స : **కనికరముగల పరిశుద్ధుడవైన తండ్రీ, నేను స్వాభావికముగ పాపినని, నా తలంపులయందు, మాటలయందు, క్రియలయందు మీకు అవిధేయుడనై యున్నానని నేను ఒప్పుకొనుచున్నాను. నేను కీడునే చేసియున్నాను, మేలైన దానిని చేయుటలో తప్పిపోతిని. ఇందునిమిత్తమై ఇప్పటికిని నిత్యత్వమునకును మీ శిక్షకు నేను పాత్రుడను. కాని నా పాపములను గూర్చి నిజముగా దుఃఖించుచు, నా రక్షకుడైన యేసుక్రీస్తునందు నమ్మిక యుంచుచు, ప్రభువా, పాపినైన నన్ను కరుణింపుమని నేను ప్రార్థించుచున్నాను.**

ప : మన పరలోకపు తండ్రియగు దేవుడు, మన యందు కనికరముంచి తన ఏక కుమారుని మన పాపముల కొరకు ప్రాయశ్చిత్త బలిగా అర్పించెను. కనుక క్రీస్తు సేవకునిగా పిలువబడిన నేను ఆయన ఇచ్చిన అధికారమును బట్టి మీ పాపములన్నియు తండ్రియొక్కయు కుమారుని యొక్కయు ✝ పరిశుద్ధాత్మయొక్కయు నామమున క్షమించుచున్నాను.

స : **ఆమేన్.**

*బాప్తిస్మపు తొట్టి దగ్గర కొనసాగింపు.*

## బాప్తిస్మ సంస్కారము

*శిశువులు మరియు చిన్న పిల్లల బాప్తిస్మము కొరకు*

ప : మన ప్రభువు యిచ్చిన ఆజ్ఞకు విధేయులై, ఆయన వాగ్దానమునందు నమ్మికయుంచి, యీ *బిడ్డను / బిడ్డలను* బాప్తిస్మమునకై మీరు తీసికొని వచ్చియున్నారు. "చిన్న పిల్లలను ఆటంకపరచక వారిని నా యొద్దకు రానియ్యుడి. దేవుని రాజ్యము ఈలాటివారిదని" యేసు మనకు చెప్పెను. బాప్తిస్మమునందు దేవుడు చిన్నపిల్లలకు క్షమాపణ నొందిన నూతన జీవితమును, సంతోషమును, సమాధానమును దయచేయును. దేవుని వాక్య శక్తిచేత, ఈ కృపగల జీవపు నీళ్లు పాపమును కడిగివేయును, మరణము నుండియు సాతాను నుండియు విడుదల కలుగజేయును, మరియు నమ్ము వారందరికి నిత్యరక్షణను యిచ్చును.

***పెద్దవారి బాప్తిస్మము కొరకు***

ప : (పేరు) ….. అను నీవు వాక్యశక్తిచేత, క్రీస్తునందున్న నూతన జీవము నీ సొంతమైయున్నదని నమ్ముటకు పరిశుద్ధాత్మునిచే నీవు నడిపింపబడితివి. ఇప్పుడు పరిశుద్ధ బాప్తిస్మము నందు ప్రభుయేసు నీ రక్షణను గూర్చి నీకు నిర్ధారణ చేయుచున్నాడు. నీ విశ్వాసమును నీవు బహిరంగముగ ఒప్పుకొనునట్లు ఈ క్రింది ప్రశ్నలకు జవాబిమ్ము :

నీవు పాపమునందు జన్మించితివి కనుక శాశ్వతముగ నశించియుంటివని నీవు నమ్ముచున్నావా?

పె : **అవును, నేను నమ్ముచున్నాను.**

ప : త్రియేక దేవుని : తండ్రి కుమార పరిశుద్ధాత్మను నీవు నమ్ముచున్నావా?

పె : **అవును, నేను నమ్ముచున్నాను.**

ప : ఈ త్రిత్వదేవుడు నీ రక్షణను సంకల్పించి మరియు ముగించి యున్నాడని నీవు నమ్ముచున్నావా?

పె : **అవును, నేను నమ్ముచున్నాను.**

ప : ఈ పరిశుద్ధ బాప్తిస్మము నందు దేవుడు నీ పాపములకు క్షమాపణ దయచేయునని నీవు నమ్ముచున్నావా?

పె : **అవును, నేను నమ్ముచున్నాను.**

ప : నీవు బాప్తిస్మము పొందగోరుచున్నావా?

పె : **అవును, నేను పొందగోరుచున్నాను.**

ప : క్రీస్తు యొక్క విమోచింపబడిన బిడ్డవనుటకు సూచనగా సిలువ గుర్తును నీ నుదిటి మీదను, హృదయం ✝ మీదను వేయుచున్నాను.

***పరిచారకుడు నీటిని ఆ వ్యక్తిపై ఉపయోగించుచు ఇట్లు చెప్పవలెను :***

(పేరు), ….. అను నీకు తండ్రియొక్కయు, కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామమున బాప్తిస్మమిచ్చుచున్నాను. సర్వశక్తిగల దేవుడైన – తండ్రి, కుమార, పరిశుద్ధాత్ముడు – నీ సమస్త పాపములను క్షమించియున్నాడు. నీ బాప్తిస్మము ద్వారా నీవు తిరిగి జన్మించియున్నావు మరియు పరలోకమందలి తండ్రి యొక్క ప్రియ బిడ్డగా చేయబడియున్నావు. నీ జీవిత కాలమంతయు బాప్తిస్మపు కృపలో నీవు జీవించునట్లు దేవుడు నిన్ను బలపరచును గాక. నీకు సమాధానము కలుగును గాక.

***అందరు నిలువబడియుండవలెను.***

## హెచ్చరిక

ప : క్రీస్తునందు సహోదరీ, సహోదరులారా :

బాప్తిస్మము పొందిన ప్రతి వారికిని ఆయన ప్రశస్త సత్యములను బోధింపవలెనని మన ప్రభువు మనకు ఆజ్ఞ ఇచ్చెను. (పేరు), ..... అను (యీయన / ఈమె / వీరిని) దేవుని బిడ్డగ / బిడ్డలముగా మరణ పర్యంతము జీవించుటకు మనమందరము ప్రత్యేకముగ తల్లిదండ్రులుగాను, సంరక్షకులుగాను సాధ్యమైన రీతులుగా వీరికి సహాయపడుటకు క్రైస్తవ ప్రేమ మనలనందరిని బ్రతిమాలుకొనుచున్నది. మీరు ఈ బాధ్యతను కొనసాగించుటకు యిష్టపడిన యెడల, ఈలాగు మాట యియ్యుడి: అవును, దేవుడు నన్ను బలపరచిన రీతిగా సహాయము చేయుదును.

స : **అవును, దేవుడు నన్ను బలపరచిన రీతిగ సహాయము చేయుదును.**

ప : ప్రార్థింతము :

కనికరముగల పరలోకపు తండ్రీ, బాప్తిస్మపు దీవెన ద్వారా దయచేసిన పాపక్షమాపణ కొరకును, జీవము కొరకును, రక్షణ కొరకును నీకు వందనములు. మా జీవిత కాలమంతయు బాప్తిస్మమును నీతివస్త్రముగ పరిగణించగల శక్తిని మాకు దయచేయుము. (పేరు), ..... అను యీయనను / ఈమెను / వీరిని మీ ప్రత్యేక కనికరముతో దర్శించుము మరియు మీ ఆత్మను యీయనకు / ఈమెకు / వీరికి సమృద్ధిగా దయచేయుము. తద్వారా విశ్వాసమునందు పెరుగుటకును, పరిశుద్ధ జీవితము జీవించుటకును యీయనకు / ఈమెకు / వీరికి సహాయము చేయుము. బాప్తిస్మము పొందిన వారి యెడల మేము మా బాధ్యతలను యిష్టపూర్వకముగా కొనసాగించునట్లు చేయుము, కావున తుదకు మేమందరము మా ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా పరలోకపు మహిమానందములో ప్రవేశించుదుము గాక.

స : **ఆమేన్.**

**19వ పేజీలోనున్న ప్రార్థనా స్తుతి నుండి సామాన్య ఆరాధన కొనసాగును.**

**31వ పేజీలోనున్న ప్రార్థనా స్తుతి నుండి కృపావాహనములను ఆచరించు ఆరాధన కొనసాగును.**

### అత్యవసర బాప్తిస్మము

అత్యవసర సందర్భములలో ఏ క్రైస్తవుడైనను పరిశుద్ధ బాప్తిస్మమును ఆచరించవచ్చును. బాప్తిస్మము పొందగోరు వ్యక్తిపై నీటిని ఉపయోగించుచు ఇట్లు చెప్పవలెను :

**తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామమున నీకు బాప్తిస్మము ఇచ్చుచున్నాను ఆమేన్.**

కొంచెము వ్యవధి వున్న యెడల, ప్రభువు ప్రార్థనగాని లేక పరిశుద్ధ బాప్తిస్మము యొక్క ముగింపు ప్రార్థనగాని లేక మరియొక ప్రార్థనగాని చెప్పవచ్చును.

# సామాన్య ఆరాధన

*సామాన్య ఆరాధన క్రైస్తవ సంఘ చారిత్రాత్మిక లిటర్జి యొక్క భాషాంతరీకరణమై యున్నది. ఇది భారతదేశములోని తెలుగు లూథరన్‌లకు సామాన్య ఆరాధన క్రమముగా మారియున్నది. ఈ క్రమము మార్పు చేయబడి ఉన్నది. మార్పు చేయబడిన ఈ క్రమమును సంస్కారముతోను మరియు సంస్కారము లేనప్పుడును వాడవచ్చును.*

## కీర్తన

***అందరు నిలువబడియుండవలెను.***

ప : తండ్రియొక్కయు కుమారునియొక్కయు † పరిశుద్ధాత్మయొక్కయు నామమున.

స : **ఆమేన్.**

## పాపపు ఒప్పుకోలు

ప : దేవుడు మనలను వినయ హృదయముతోను మరియు పశ్చాత్తాప హృదయముతోను ఆయన సన్నిధికి వచ్చి, ఆయనను ఆరాధించమని ఆహ్వానించుచున్నాడు. కనుక మనము మన పాపస్థితిని ఎరిగి, మనలను క్షమించమని ఆయనను వేడుకొందము.

***సంఘము మోకరించవచ్చును.***

స : **కనికరముగల పరిశుద్ధుడవైన తండ్రీ, నేను స్వాభావికముగ పాపినని, నా తలంపులయందు, మాటలయందు, క్రియలయందు మీకు అవిధేయుడనై యున్నానని నేను ఒప్పుకొనుచున్నాను. నేను కీడునే చేసియున్నాను, మేలైన దానిని చేయుటలో తప్పిపోతిని. ఇందునిమిత్తమై ఇప్పటికిని నిత్యత్వమునకును మీ శిక్షకు నేను పాత్రుడను. కాని నా పాపములను గూర్చి నిజముగా దుఃఖించుచు, నా రక్షకుడైన యేసుక్రీస్తునందు నమ్మిక యుంచుచు, ప్రభువా, పాపినైన నన్ను కరుణింపుమని నేను ప్రార్థించుచున్నాను.**

## ప్రభువా కరుణింపుము

కీరియె




ప : మన పరలోకపు తండ్రియగు దేవుడు, మనయందు కనికరముంచి తన ఏక కుమారుని మన పాపముల కొరకు ప్రాయశ్చిత్త బలిగా అర్పించెను. కనుక క్రీస్తు సేవకునిగా పిలువబడిన నేను ఆయన ఇచ్చిన అధికారమును బట్టి మీ పాపములన్నియు తండ్రియొక్కయు కుమారునియొక్కయు ✝ పరిశుద్ధాత్మ యొక్కయు నామమున క్షమించుచున్నాను.

స : **ఆమేన్.**

***అందరు నిలువబడియుండవలెను.***

*బాప్తిస్మ క్రమమును ఆచరించవలసినప్పుడు ఆరాధనకు పిలుపును, పాపపు ఒప్పుకోలును ఉపసంహరించి వాటి స్థానమున 14వ పేజీలోని పరిశుద్ధ బాప్తిస్మ క్రమమును వాడుకొనవచ్చును.*

# ప్రార్థన మరియు స్తుతి

## సర్వోన్నతమైన వానిలో దేవునికి మహిమ

గ్లోరియ ఇన్ ఏక్షల్‌సిస్



## ఈ దినమునకైన ప్రార్థన

ప : ప్రభువు మీతో నుండును గాక.

**స : మీ ఆత్మతో నుండును గాక.**

ప : ప్రార్థింతము.

*ఈ దినమునకైన ప్రార్థనను పరిచారకుడు చేయును.*

**స : ఆమేన్.**

*అందరు కూర్చొనవచ్చును.*

## దేవుని వాక్యపఠనము

**మొదటి పాఠము**

**ఈ దినమునకైన కీర్తన వాక్య భాగము**

**రెండవ పాఠము**

**ఈ దినమునకైన వచనము**

*(లెంటు కాలములో హల్లెలూయలను ఉపసంహరించుము)*




*అందరు నిలువబడియుండవలెను.*

## సువార్త

సువార్త పాఠము చదివిన తరువాత సంఘము ఈ వచనమును పాడవలెను :



స : క్రీ స్తు నీ కు స్తో త్ర ము ఆ మే౯.

*అందరు కూర్చొనవచ్చును.*

## ఈ దినమునకైన కీర్తన

## వాక్య సందేశము

*అందరు నిలువబడియుండవలెను.*

## నికేయ విశ్వాస ప్రమాణము

భూమ్యాకాశములను, దృశ్యాదృశ్యమగు సమస్తమును సృజించిన,
సర్వశక్తిగల, తండ్రియైన, ఏకదేవుని మేము నమ్ముచున్నాము.

దేవుని ఏక కుమారుడును, ఏక ప్రభువైన, యేసుక్రీస్తు,
నిత్యత్వమందు తండ్రి కనిన వాడును,
దేవుని నుండి దేవుడును, వెలుగు నుండి వెలుగును, నిజమైన దేవుని నుండి నిజమైన దేవుడును,
సృజింపబడక, తండ్రి కనినవాడును,
తండ్రితో ఏకత్వముగల వాడునైయున్నాడు.
ఆయన ద్వారా సమస్తమును కలుగజేయబడియున్నది.
మనకొరకును మన రక్షణ కొరకును, ఆయన పరలోకమునుండి దిగి,
కన్యయగు మరియ నుండి పరిశుద్ధాత్మ వలన శరీరధారియై,
పరిపూర్ణ మనుష్యుడాయెను.
ఆయన పొంతి పిలాతు అధికారము క్రింద మన కొరకు సిలువ వేయబడెను.
ఆయన శ్రమపడి మరణించి సమాధిచేయబడెను.
లేఖనముల ప్రకారము మూడవ దినమున ఆయన తిరిగి లేచెను.
ఆయన పరలోకమునకెక్కి
తండ్రి యొక్క కుడిచేతివైపున కూర్చుండియున్నాడు.
ఆయన సజీవులకును మృతులకును తీర్పు చేయుటకు మహిమలో తిరిగి వచ్చును,
మరియు ఆయన రాజ్యమునకు అంతము లేదని మేము నమ్ముచున్నాము.

తండ్రి నుండియు మరియు కుమారుని నుండియు బయలు వెడలుచు,
తండ్రితోను మరియు కుమారునితోను ఏకముగా ఆరాధింపబడుచూ మరియు మహిమపరచబడుచూ,
ప్రవక్తల ద్వారా మాట్లాడినవాడును,
జీవమునకు దాతయు, ప్రభువగు,
పరిశుద్ధాత్ముని మేము నమ్ముచున్నాము.
పరిశుద్ధ క్రైస్తవ అపొస్తలుల ఏక సంఘమును మేము నమ్ముచున్నాము.
పాప పరిహారమునకై ఒకే బాప్తిస్మమును మేము ఒప్పుకొనుచున్నాము.
మృతుల పునరుత్థానము కొరకును మరియు
రాబోవు లోకములో జీవించు బ్రతుకు కొరకును మేము నిరీక్షించుచున్నాము. ఆమేన్.

లేక

## అపొస్తలుల విశ్వాసప్రమాణము

భూమ్యాకాశములను సృజించిన,
సర్వశక్తిగల తండ్రియైన, దేవుని నేను నమ్ముచున్నాను.

ఆయన ఏక కుమారుడును, మన ప్రభువైన, యేసుక్రీస్తు,
పరిశుద్ధాత్మ వలన గర్భమున ధరింపబడి,
కన్యయైన మరియ యందు పుట్టి,
పొంతి పిలాతు అధికారము క్రింద శ్రమపడి,
సిలువ వేయబడి, చనిపోయి, సమాధి చేయబడెను.
ఆయన నరకములోనికి దిగెను.
చనిపోయిన వారిలో నుండి మూడవ దినమున ఆయన తిరిగి లేచెను.
ఆయన పరలోకమునకెక్కి,
సర్వశక్తిగల తండ్రియగు దేవుని కుడిచేతివైపున కూర్చుండి యున్నాడు.
సజీవులకును, మృతులకును తీర్పు చేయుటకు అక్కడ నుండి ఆయన వచ్చునని నేను నమ్ముచున్నాను.

పరిశుద్ధాత్మను,
పరిశుద్ధ క్రైస్తవ సంఘమును,
పరిశుద్ధుల ఐక్యమును,
పాప క్షమాపణయు,
శరీర పునరుత్థానమును,
నిత్యజీవమును ఉన్నవని నేను నమ్ముచున్నాను. ఆమేన్.

*అందరు కూర్చొనవచ్చును.*

## అర్పణలు

*అందరు నిలువబడియుండవలెను.*

## సంఘ ప్రార్థన

## ప్రభువు ప్రార్థన

పరలోకమందున్న మా తండ్రీ,
నీ నామము పరిశుద్ధ పరచబడు గాక;
నీ రాజ్యము వచ్చు గాక;
నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు
భూమియందును నెరవేరును గాక,
మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము.
మా యెడల పాపము చేసినవారిని
మేము క్షమించియున్న ప్రకారము
మా పాపములను క్షమించుము.
మమ్ము శోధనలోనికి తేకుము.
కీడు నుండి మమ్మును తప్పించుము.
రాజ్యమును, శక్తియు, మహిమయు
నిరంతరము నీవియై యున్నవి. ఆమేన్.

*పరిశుద్ధ సహవాస సంస్కారము లేని సమయమున పేజీ.నెం.**29** అంశముల ననుసరించి ఆరాధనను ముగించుము*

# సంస్కారము

**ప :** ప్రభువు మీతో కూడ నుండును గాక.



స : ఆయనమీఆత్మతో కూ ద నుం దు ను గా క.

**ప :** హృదయములను పైకి నెత్తుడి.



స : ప్ర భు వు త ట్టు కు నె త్తి నా ము.

**ప :** మన దేవుడైన యెహోవాను స్తుతింతము రండి.



స : అ దే ఉత్తమమును న్యా య ము నై యు న్న ది.

**ప :** ఓ ప్రభువా, పరిశుద్ధుడవైన తండ్రీ, సర్వశక్తిగల నిత్యుడవైన దేవా, అన్ని వేళల అన్ని స్థలములందు మీకు స్తుతి వందనములు ఆచరించుట మాకు తగినదియు సరియైనదియునై యున్నదని మా ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా,

## కాలానుగుణమైన వాక్యములు

**అడ్వెంటు :** ఆయన మార్గమును సిద్ధపరచుటకు, బాప్తిస్మమిచ్చు యోహాను ప్రజలను పశ్చాత్తాపపడుటకు పిలిచెను మరియు యేసుక్రీస్తు లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల అని సూచించెను. (కనుక.....)

**క్రిస్మస్ :** ఆయన పుట్టుకలోని అద్భుతము మరియు రహస్య మర్మములో నీవు మా నేత్రములను నీ కృపా మహిమకై తెరచి, నీ అత్యంత ప్రేమను మా హృదయములలో నూతనపరచియున్నావు. (కనుక .....)

**ఎపిఫానియ :** ఆయనే, మా మధ్య మానవునిగా నివసించి మరియు కృపాసత్య సంపూర్ణుడైన నీ అద్వితీయ కుమారునిగా తన మహిమను బయలుపరచియున్నాడు. (కనుక .....)

**లెంటు :** ఆయనే, సిలువ మ్రాను మీద మరణించుట ద్వారా, సాతాను ఏ చెట్టు మ్రాను మీద మమ్మును జయించెనో ఆ మ్రాను మీదనే తిరిగి వానిని జయించి, రక్షణదానమును ప్రజలందరికి తెచ్చితివి. (కనుక.....)

**ఈస్టరు / ఆరోహణము :** మిమ్మును స్తుతించుచు, ప్రత్యేకముగా మీ కుమారుని యొక్క మహిమాన్వితమైన పునరుత్థానమును బట్టి, నిజమైన పస్కా పశువుగా, తన బలియాగము ద్వారా లోక పాపమును మోసుకొనిపోయి మరియు పునరుత్థానము ద్వారా ఆయన నిత్య జీవమును తెచ్చియున్నాడు. (కనుక....)

**పెంతెకొస్తు :** ఆయనే, ఈ దినమున తన వాగ్దానము నెరవేర్చుకొని పరిశుద్ధాత్ముని కుమ్మరించి లోకమునకు సువార్తను ప్రకటించుటకు సంఘమును శక్తివంతముగా చేసెను. (కనుక.....)

**పరిశుద్ధ త్రిత్వము :** మరియు నీవు, నీ కుమారునితోను, పరిశుద్ధాత్మునితోను ఏక దేవుడును ఏక ప్రభువై యున్నావని ఇప్పుడు ఒప్పుకొనుచు మరియు నీవు మా సృష్టికర్తవు, విమోచకుడవు, పరిశుద్ధపరచువాడవునై యున్నావని సమ్మతించుచున్నాము. (కనుక.....)

**పెంతెకొస్తు తరువాతి ఆదివారములు :** ఆయనే, తన మందను కాయుటకు తన మహిమలో తాను తిరిగివచ్చు పర్యంతము ఎక్కడైతే ఇద్దరు లేక ముగ్గురు తన నామమందు కూడియుందురో వారితో అక్కడ ఉందునని ఆయన వాగ్దానము చేసెను. (కనుక.....)

**అంత్యకాలము :** ఆయనే, అంత్యకాలమున రాజుగా సమస్త జనులకు తీర్పు తీర్చుటకు వచ్చును మరియు తన సొంత జనులను మహిమలోనికి తీసుకువెళ్ళును, అప్పటి వరకు ఆయన తన సంఘమును భద్రపరచును. (కనుక.....)

**చిన్న పండుగలు :** ఆయనే, మహిమాన్వితమైన నిశ్చయతను, నిరీక్షణను మనకు ఇచ్చియున్నాడు. కావున పూర్వకాలపు ఆయన పరిశుద్ధుల యొక్క విశ్వాసపు మాదిరినే అనుసరించి మన ముందు ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము మరియు వాడబారని మహిమాయుక్తమైన కిరీటము పొందుదము. (కనుక.....)

కనుక, పరలోక సైన్య సమూహముతోను, భూమి మీదనున్న పరిశుద్ధులందరితోను నీ పరిశుద్ధ నామమును స్తుతించుచు, వారి మహిమా గీతములందు ఇట్లు పాలుపొందుదుము :

## పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు

### సాంక్టస్




### సంస్కార నియమము

ప : మన ప్రభువైన యేసుక్రీస్తు, తాను అప్పగింపబడిన రాత్రియందు, రొట్టెను తీసికొని; కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, ఆయన దానిని విరిచి తన శిష్యులకిచ్చి: "మీరు తీసికొని తినుడి; ఇది మీ కొరకియ్యబడుచున్న నా శరీరము. నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడి" అని చెప్పెను.

ఆ ప్రకారమే వారు భోజనము చేసిన తరువాత, ఆయన పాత్రను తీసుకొని, కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, దానిని వారికిచ్చి: "దీనిలోనిది మీరు త్రాగుడి, యీ పాత్ర నా రక్తము వలనైన క్రొత్త నిబంధన; మీ పాపక్షమాపణ కొరకై చిందింపబడుచున్న నా రక్తము. మీరు దీనిలోనిది త్రాగునప్పుడెల్ల నన్ను జ్ఞాపకము చేసికొనుటకై దీనిని చేయుడి" అని చెప్పెను.

ప : ప్రభువు సమాధానము ఎల్లప్పుడు మీతో నుండును గాక.

స : **ఆమేన్.**

## లోక పాపము మోయు

### అఘ్నుస్ దేయి






అందరు కూర్చొనవచ్చును.

## పంచిపెట్టుట

ఈ సమయమందు సంఘము ఒకటి లేక రెండు కీర్తనలను నెమ్మదిగా పాడవచ్చును.

# కృతజ్ఞతా స్తుతి

*అందరు నిలువబడియుండవలెను.*

సుమెయోను గీతము లేక కృతజ్ఞత గీతము పాడవచ్చును :

## సుమెయోను గీతము

ణుంక్ డిమిటిస్



ప : యెహోవా దయాళుడు ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి.

స : **ఆయన కృప నిత్యముండును.**

ప : సమస్త మేలులకు ఆధారభూతుడవైన మా తండ్రియైన దేవా, నీ దయాప్రేమలో నీ కుమారుని మానవ శరీరము ధరించుటకు పంపియున్నావు. ఈ సంస్కారము నందు ఆయన ద్వారా పాపక్షమాపణయు, సమాధానమును మాకు ఇచ్చియున్నందులకు నీకు వందనములు. నీవు మమ్ములను విడనాడవనియు మరియు మేము దిన దినము మనస్ఫూర్తిగా నిన్ను సేవించునట్లు చేయుమనియు నీతోను పరిశుద్ధాత్మునితోను ఏక దేవునిగా ఇప్పుడును ఎల్లప్పుడును జీవించుచు పరిపాలించుచునుండు మా ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా వేడుకొనుచున్నాము.

స : **ఆమేన్.**

ప : యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక;
యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించునుగాక;
యెహోవా నీమీద తన సన్నిధికాంతి ఉదయింపజేసి ✝ నీకు సమాధానము కలుగజేయునుగాక.



**సంస్కారము లేనప్పుడు, సామాన్య ఆరాధన ఇట్లు ముగించుము :**

***అందరు కూర్చొనవచ్చును.***

## కీర్తన

***అందరు నిలువబడియుండవలెను.***

ప : సర్వశక్తిగల దేవా నీ సంఘమునకు పరిశుద్ధాత్ముని మరియు పై నుండి వచ్చు జ్ఞానమును అనుగ్రహించుము. క్రీస్తు యొక్క పరిశుద్ధ జనులైన వారికి నీ వాక్యమును స్వేచ్ఛగా ప్రకటించుటలో గల ఆటంకములన్నియు తొలగించి మమ్మును బలపరుచుము. తద్వారా మేము జీవించి యున్నంత కాలము నీ నామమును ఒప్పుకొనుచు, నీ విశ్వాసమునందు నిలకడగా ఉండి, మేము నిన్ను సేవించునట్లు చేయుమనియు నీతోను పరిశుద్ధాత్మునితోను ఏక దేవునిగా ఇప్పుడును ఎల్లప్పుడును జీవించుచు పరిపాలించుచునుండు మా ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా వేడుకొనుచున్నాము.

స : **ఆమేన్.**

ప : యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడునుగాక;
యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించునుగాక;
యెహోవా నీమీద తన సన్నిధికాంతి ఉదయింపజేసి ✝ నీకు సమాధానము కలుగజేయునుగాక.



# కృపావాహనములను ఆచరించు ఆరాధన

*కృపావాహనములను ఆచరించు ఆరాధన క్రైస్తవ సంఘ చారిత్రాత్మిక లిటర్జి యొక్క భాషాంతరీకరణమైయున్నది. మార్పు చేయబడిన ఈ క్రమము సామాన్య ఆరాధనకు ప్రత్యామ్నాయముగా తెలుగు క్రైస్తవ సాహిత్యమును వక్కాణించుచు అదే సమయంలో సంఘము కృపావాహనములపై తన గురిని నిలుపుటకు ప్రాముఖ్యతనిచ్చుచున్నది.*

## కీర్తన

***అందరు నిలువబడియుండవలెను.***

**ప :** తండ్రియొక్కయు కుమారునియొక్కయు ✝ పరిశుద్ధాత్మయొక్కయు నామమున.



**స :** ఆ మేన్.

### పాపపు ఒప్పుకోలు

**ప :** ఆయన ప్రియబిడ్డలుగా ఆయనను ప్రేమించుటకును మరియు సేవించుటకును మనలను సృజించిన, దేవుని సన్నిధానమునకు మనము వచ్చియున్నాము. కాని మనము ఆయనను వ్యతిరేకించి, ఆయన ఉగ్రతకును, శిక్షకును మాత్రమే తగియుంటిమి. కనుక ఆయన యొద్ద మన పాపములను ఒప్పుకొని ఆయన కృపను వేడుకొందము.

***సంఘము మోకరించవచ్చును.***

**స : పరలోకమందున్న కనికరముగల తండ్రీ, నేను పుట్టుక నుండి కేవలము పాపిని. లెక్కలేని రీతులలో నీకు విరోధముగా పాపము చేసి నీ బిడ్డననిపించుకొనుటకు యోగ్యతలేని వానిగా నున్నాను. నీ కృపను బట్టి ప్రభువా నన్ను కరుణింపుము. నా పాపము నుండి నన్ను పవిత్రపరచుము మరియు నా దోషములను తీసివేయుమని నా రక్షకుడైన యేసుక్రీస్తు నందు నమ్మికయుంచుచు వేడుకొను చున్నాను.**

## ప్రభువా కరుణింపుము

**కీరియె**




ప : మన పరలోకపు తండ్రియగు దేవుడు, మీ పాపములన్నియు క్షమించియున్నాడు. మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క పరిపూర్ణ జీవితము ద్వారాను నిరపరాధ మరణము ద్వారాను మీ పాపదోష మంతటినీ మరెన్నడును లేకుండ తొలగించెను. మీరు ఆయన యొక్క ప్రియమైన బిడ్డలుగా ఉన్నారు. ఆయన చిత్తప్రకారము జీవించుటకు దేవుడు మీకు సంపూర్ణ శక్తిని దయచేయును గాక.




*అందరు నిలువబడియుండవలెను.*

*బాప్తిస్మ క్రమమును ఆచరించవలసినప్పుడు ఆరాధనకు పిలుపును, పాపపు ఒప్పుకోలును ఉపసంహరించి వాటి స్థానమున 14వ పేజీలోని పరిశుద్ధ బాప్తిస్మ క్రమమును వాడుకొనవచ్చును.*

# ప్రార్థన మరియు స్తుతి

## కలుగును గాక

**గ్లోరియా ఇన్ ఎక్షల్సిస్**




క లు గు ను న్నత మైన ఘ న స్థ ల ము లం దు న ని ల కు స మా ధా నం
న రు ల కా యన ద య. ప్ర భు వై న దే వా ప ర మ రా జా స ర్వ ప రి
పా లా ప రి పూ ర్ణ శ క్తి గ ల ప ర మ జ న క ని న్ను మ హి ని స్తు
తిం చు చు మ రి పొ గ డు చు న్నాము. మ హి మ ప ర్చు చు ఆ రా ధిం చు
చు న్నా ము ని న్ను మ హి మా తి శయ ము ను మ ది ద లం చియు నీ కు
mp
మ హి ని మా స్తు తి కృత జ్ఞ త ని చ్చు చు న్నా ము. ఏ క కు మా రా యే
సు ప్ర భు వా యె హో వా త న యా లో క పా పము మోయు ఏ క దే
వుని గొ ఱ్ఱె పి ల్ల మ మ్ము ను క ని క రిం చు ము చ ల్ల గా. లో క పా ప ము లు
మో సు కు పో వు యే సు ర క్ష కా వా సి గ జ న కు ని
f
కుడి వై పు న గూ ర్చుం డి యే సూ మా ప్రా ర్థ నా లిం చి క ని క రిం చు. ప రి శు ద్ధు
ద వు ప్రభు ద వు నీ వు ప్ర భు వై న క్రీ స్తూ ప రి శు ద్ధా
త్మతో తం డ్రి యై న దే వుని యందు ప రి పూ ర్ణ మహి మ తో ప్ర బ లు చు న్నా వా మేన్.

**ఈ దినమునకైన ప్రార్థన**







ప : ప్రార్థింతము.

*ఈ దినమునకైన ప్రార్థనను పరిచారకుడు చేయును.*




*అందరు కూర్చొనవచ్చును.*

## దేవుని వాక్యపఠనము

**మొదటి పాఠము**

**ఈ దినమునకైన కీర్తన వాక్య భాగము**

**రెండవ పాఠము**

**ఈ దినమునకైన వచనము**




*లేక*

*ప్రభుని శ్రమకాలములో ఈ వచనమును పాడవలెను.*







*అందరు నిలువబడియుండవలెను.*

## సువార్త

*సువార్త పాఠమును ప్రకటించిన తరువాత సంఘము ఈ వచనమును పాడవలెను:*




*సువార్త పాఠము చదివిన తరువాత సంఘము ఈ వచనమును పాడవలెను :*




***అందరు నిలువబడియుండవలెను.***

## నికేయ విశ్వాస ప్రమాణము

భూమ్యాకాశములను దృశ్యాదృశ్యమగు సమస్తమును సృజించిన,
సర్వశక్తిగల, తండ్రియైన, ఏకదేవుని మేము నమ్ముచున్నాము.

దేవుని ఏక కుమారుడును, ఏక ప్రభువైన, యేసుక్రీస్తు,
నిత్యత్వమందు తండ్రి కనిన వాడును,
దేవుని నుండి దేవుడును, వెలుగు నుండి వెలుగును, నిజమైన దేవుని నుండి నిజమైన దేవుడును,
సృజింపబడక, తండ్రి కనినవాడును,
తండ్రితో ఏకత్వముగల వాడునైయున్నాడు.
ఆయన ద్వారా సమస్తమును కలుగజేయబడియున్నది.
మనకొరకును మన రక్షణ కొరకును, ఆయన పరలోకమునుండి దిగి,
కన్యయగు మరియ నుండి పరిశుద్ధాత్మ వలన శరీరధారియై,
పరిపూర్ణ మనుష్యుడాయెను.
ఆయన పొంతి పిలాతు అధికారము క్రింద మన కొరకు సిలువ వేయబడెను.
ఆయన శ్రమపడి మరణించి సమాధిచేయబడెను.
లేఖనముల ప్రకారము మూడవ దినమున ఆయన తిరిగి లేచెను.
ఆయన పరలోకమునకెక్కి
తండ్రి యొక్క కుడిచేతివైపున కూర్చుండియున్నాడు.
ఆయన సజీవులకును మృతులకును తీర్పు చేయుటకు మహిమలో తిరిగి వచ్చును,
మరియు ఆయన రాజ్యమునకు అంతము లేదని మేము నమ్ముచున్నాము.

తండ్రి నుండియు మరియు కుమారుని నుండియు బయలు వెడలుచు,
తండ్రితోను మరియు కుమారునితోను ఏకముగా ఆరాధింపబడుచూ మరియు మహిమపరచబడుచూ,
ప్రవక్తల ద్వారా మాట్లాడినవాడును,
జీవమునకు దాతయు, ప్రభువగు,
పరిశుద్ధాత్ముని మేము నమ్ముచున్నాము.
పరిశుద్ధ క్రైస్తవ అపొస్తలుల ఏక సంఘమును మేము నమ్ముచున్నాము.
పాప పరిహారమునకై ఒకే బాప్తిస్మమును మేము ఒప్పుకొనుచున్నాము.
మృతుల పునరుత్థానము కొరకును మరియు
రాబోవు లోకములో జీవించు బ్రతుకు కొరకును మేము నిరీక్షించుచున్నాము. ఆమేన్.

లేక

## అపొస్తలుల విశ్వాసప్రమాణము

భూమ్యాకాశములను సృజించిన,
సర్వశక్తిగల తండ్రియైన, దేవుని నేను నమ్ముచున్నాను.

ఆయన ఏక కుమారుడును, మన ప్రభువైన, యేసుక్రీస్తు,
పరిశుద్ధాత్మ వలన గర్భమున ధరింపబడి,
కన్యయైన మరియ యందు పుట్టి,
పొంతి పిలాతు అధికారము క్రింద శ్రమపడి,
సిలువ వేయబడి, చనిపోయి, సమాధి చేయబడెను.
ఆయన నరకములోనికి దిగెను.
చనిపోయిన వారిలో నుండి మూడవ దినమున ఆయన తిరిగి లేచెను.
ఆయన పరలోకమునకెక్కి,
సర్వశక్తిగల తండ్రియగు దేవుని కుడిచేతివైపున కూర్చుండి యున్నాడు.
సజీవులకును, మృతులకును తీర్పు చేయుటకు అక్కడ నుండి ఆయన వచ్చునని నేను నమ్ముచున్నాను.

పరిశుద్ధాత్మను,
పరిశుద్ధ క్రైస్తవ సంఘమును,
పరిశుద్ధుల ఐక్యమును,
పాప క్షమాపణయు,
శరీర పునరుత్థానమును,
నిత్యజీవమును ఉన్నవని నేను నమ్ముచున్నాను. ఆమేన్.

*అందరు కూర్చొనవచ్చును.*

## ఈ దినమునకైన కీర్తన

## వాక్య సందేశము

ప్రసంగము తరువాత సంఘము దీనిని పాడవలయును.




## అర్పణలు

*అందరు నిలువబడియుండవలెను.*

## సంఘ ప్రార్థన

## ప్రభువు ప్రార్థన

పరలోకమందున్న మా తండ్రీ,

నీ నామము పరిశుద్ధ పరచబడు గాక;

నీ రాజ్యము వచ్చు గాక;

నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు

**భూమియందును నెరవేరును గాక,**
**మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము.**
**మా యెడల పాపము చేసినవారిని**
**మేము క్షమించియున్న ప్రకారము**
**మా పాపములను క్షమించుము.**
**మమ్ము శోధనలోనికి తేకుము.**
**కీడు నుండి మమ్మును తప్పించుము.**
**రాజ్యమును, శక్తియు, మహిమయు**
**నిరంతరము నీవియై యున్నవి. ఆమేన్.**

| |
|---|
| *పరిశుద్ధ సహవాస సంస్కారము లేని సమయమున పేజీ.నెం.43 అంశముల ననుసరించి ఆరాధనను ముగించుము* |